RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 206 పేజీలు - 08 వెల - 02/- మంగళవారం 17 జూన్ 2025

## నేటి నుంచే రైతు భరోసా అందచేత

● రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ ● ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు ● సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్16:** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విసృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు.

మిగతావి 2లో

## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ



**అక్షర వేదం/సైప్రస్, జూన్ 16:** సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వనీయ దేశమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలిపారు. మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం అని అన్నారు. సైప్రస్ దేశం నుంచి ప్రధాని మీడియాతో మాట్లాడుతూ.. సైప్రస్‌కు యూరోపియన్ యూనియన్ అధ్యక్ష పదవి అవకాశం రావడంపై భారత్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. సైప్రస్ నాయకత్వంలో యూరోపియన్

మిగతావి 2లో

## బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

☛ సిరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం

☛ రైతునేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

☛ రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న భట్టి




**అక్షర వేదం/రంగారెడ్డి,జూన్16:** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటిం చారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి

మిగతావి 2లో



## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

☛ ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు

☛ గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది

☛ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది

☛ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్16:** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు.

మిగతావి 2లో

## దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణనకు నోటిఫికేషన్

- విడుదల చేసిన హోంశాఖ



**అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 16:** దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు పక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్ల య్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్టాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి

మిగతావి 2లో




## ఎన్నిసార్లైనా విచారణకు వస్తా...

☛ రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?

☛ అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు

☛ జైలు.. కేసులు మాకు కొత్తకాదు..

☛ ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్16:** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా

మిగతావి 2లో

## స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

☛ జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్ ☛ మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు



**అక్షర వేదం/ములుగు,జూన్16:** స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందనిరాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం

మిగతావి 2లో

## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని, భద్రతా మండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కోసం సైప్రస్ యూరోపియన్ యూనియన్ మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సైప్రస్ పర్యటన సరికొత్త అధ్యాయం లిఖించేందుకు సువర్ణావకాశం అని మోడీ చెప్పారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన ద్వైపాక్షిక సంబంధాలకు పునాది అని భారత్– సైప్రస్ సంబంధాలు ఉన్నత శిఖరాలకు చేరుకుంటాయని మోడీ పేర్కొన్నారు.

## దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణనకు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే 'కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేయనున్నాం. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

- మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ అసహనం



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్16:** స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసర మైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండి పడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలోఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించ కుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రు లకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

## బండిపై ఎన్నికల కేసు కొట్టివేత

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్16:** కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట కలిగింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. 2021 నవంబర్ 15న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా భారీ వాహనాలతో కాన్వాయ్ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా.. తాజాగా హైకోర్టు కొట్టివేసింది.

# నేటి నుంచే రైతు భరోసా అందచేత

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక ప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లా డుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తు న్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్బంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా...

(మొదటి పేజీ తరువాయి)

వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్ధానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

(మొదటి పేజీ తరువాయి)



రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# బిజపి కార్యాలయం ముందు ధర్నా చేయండి

- నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి
- బిజెపి కార్పోరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్16:** బిజెపి కార్పోరేటర్లు సమస్య పరిస్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరించారు. మొత్తంగా కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి బీజేపీ నాయకులు తమ సొంత నేత కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.



# రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభోత్సవం

**అక్షర వేదం/జైపూర్ జూన్ 16:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో ఈరోజు ఇందారం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవం కార్యాక్రమంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా శ్రీనివాస్ రావు ఆర్ డి ఓ, స్పెషల్ ఆఫీసర్ ఎంపీపీ జైపూర్ పాల్గొన్నారు. ఎంపీవో శ్రీపతి బాపు రావు, సి ఐ వేణు చందర్ శ్రీరాంపూర్,ఏఈవో మాళవిక, పంచాయతీ కార్యదర్శులు ఇందారం, టేకుమట్ల, ప్రజా ప్రతినిధులు,రైతులు, ప్రజలు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**అక్షర వేదం/నల్గొండ శాలిగౌరారం,జూన్16:** శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో మేత మేస్తున్న పాడి గేదె కు ప్రమాదవషాత్తు తెగిపోయిన విద్యుత్ తీగలు షాక్ తగలడం తో అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన ఊటుకూరు గ్రామం లో జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన రైతు దుబ్బాక సైదులు కు చెందిన పాడి గ్రామ శివారులో మేత మేస్తుండగా ప్రమాద వశాత్తు తెగిగిపోయిన విద్యుత్ తీగలు తగిలి షాక్ రావడం తో అక్కడిక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు 50 వేల రూపాయలు ఉంటుంది తమను అధికారులు ఆదుకోవాలని రైతు దుబ్బాక సైదులు కోరారు.

# విద్యుత్ ప్రమాదంపై పూర్తి విచారణ చేపట్టాలి

**- మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి: బిజెపి రాష్ట్ర నాయకులు డా.చిట్నేని రఘు**



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 16:** కోరుట్ల పట్టణంలో జరిగిన విద్యుత్ ఘాతంపై పూర్తి విచారణ చేపట్టాల నీ ,మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు.డాక్టర్ రఘు మాట్లాడుతూ కో రుట్ల పట్టణం మెట్ పల్లి రోడ్ లో గల బా లాజీ వినాయక విగ్రహాల తయారీ కేం ద్రంలో ఆదివారం విగ్రహాలను ఒక చోట నుంచి మరొక చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాకడంతో ప్రమాదం సం భవించగా విద్యుత్ ఘాతం తగిలి మరణించిన వారి కుటుంబాలకు ప్రభు త్వం తరపున ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాచెల్లించడం కాకుండా వి ద్యుత్ ఘాతం ఏ విధంగా జరిగింది అ నేది పూర్తిగా విచారణ చేసి మృతుల కు టుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చె ల్లించాలని భారతీయ జనతా పార్టీ రా ష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు డి మాండ్ చేశారు

# ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ జారీ



**అక్షర వేదం/రాయికల్ జూన్ 16:** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని రాయికల్ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ సొసైటీ(రి) తరపున సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాములను ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రాలను సమర్పించగా సనుకూలంగా స్పందించి అక్రిడేషన్ కార్డు కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజులో మానవత దృక్పథంతో 50 శాతం రాయితీ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము ప్రొసీడింగ్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా రాయికల్ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ సొసైటీ (రి)సభ్యులు నాగిరెడ్డి రఘుపతి,వాసం లింబాద్రి, అందె రంజిత్,ఉరుమడ్ల సంజీవ్, చెట్పపల్లి మారుతి,జవ్వాజి నర్సగౌడ్, లవకుమార్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలస్యంగా వెలుగులోకి. వచ్చిన ఘటన?

**• పొలానికి వెళ్తున్న వ్యక్తిని బొలెరో వాహనం బలంగా ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తి • కేసును వెనక్కి తీసుకోవాలంటూ ఉప్పల్ విజయ్ రెడ్డి హుకుం జారీ**



**అక్షర వేదం/జోగులంబ గద్వాల్ ప్రతినిధి 16:** 10 నెలల నుంచి బాధితులకు తీవ్ర వేధింపులు.తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఉదయం నుంచి గద్వాలలోని ఉప్పల్ విజయ్ రెడ్డి ఇంటిముందు బైఠాయించిన బాధితులు.గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామానికి చెందిన చిన్న హనుమంతు 10 నెలల కిందట వ్యవసాయ పొలానికి వెళ్తున్న సందర్భంలో ఉప్పల్ విజయ్ రెడ్డి బొలెరో వాహనం ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టడంతో ఆయనకు ఒక కాలు,చెయ్యి రెండు చోట్ల విరగగా, తీవ్రంగా గాయపడగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. గాయపరిచిన వాహన యజమాని ఉప్పల్ విజయ రెడ్డి మీకు కావాల్సిన ఆస్పత్రికి అయ్యే ఖర్చులు 10లక్షల వరకు నేనే భరిస్తానని నాపై కేసు పెట్టొద్దని చెప్పగా బాధితులు అప్పటికి ఆలోచన చేసి సరే అని బదులిచ్చారు. అయితే ఉప్పల్ విజయ రెడ్డి అప్పటికప్పుడు లక్ష రూపాయలు ఫోన్ పే ద్వారా చెల్లించగా, మిగతా డబ్బులు తర్వాత ఇస్తానని నమ్మబలికారు. అయితే దినం గడిచిన కొద్దీ వారిని ఇబ్బందులకు గురిచేస్తూ మిగతా డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు.అప్పటినుంచి బాధితులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ మూడుసార్లు పెద్ద సమక్షంలో పంచాయతీలు పెట్టిన బాధితులకు ఎలాంటి న్యాయం జరగకపోగా గద్వాలలో బాధితులు కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల్ విజయ రెడ్డి ఇంటి ముందు బైఠాయించారు.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నా భర్తకు మతిస్థిమితం తప్పిందని, మా కుటుంబం రోడ్డున పడిందని,మాకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ బాధితులు చిన్న హనుమంతు భార్య ఓబులమ్మ తేల్చి చెబుతున్నారు

# గద్వాలలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రారంబించిన వైద్యాధికారులు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి 16:** గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి, డాక్టర్ ఎస్కే.సిద్ధప్ప, మరియు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఇందిరా జిల్లా ఆస్పత్రిలో""స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ " ప్రోగ్రాంను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి మాట్లాడుతూ.ఈ ప్రోగ్రాం తేదీ 16.6.2025 నుండి 31.7.2025 వరకు ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రోగ్రాం లో భాగంగా ప్రతి ఆశ, మరియు ఆరోగ్య కార్యకర్త, ప్రతిరోజు 20 నుండి 30 ఇండ్లు సర్వే చేస్తూ 0 -5 సంవత్సరంలో లోపు ఉన్న ఇంటిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తూ తల్లులకు ఓ ఆర్ ఎస్ సొల్యూషన్ ప్రిపరేషన్ గురించి డెమోనిస్ట్రేషన్ చేసి చూపిస్తారని తెలిపారు.అదేవిధంగా ప్రతి అంగన్వాడి సెంటర్ మరియు ప్రతి స్కూలు వైద్య సిబ్బంది విజిట్ చేసి, చేతుల పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు.ఇంటింటి సందర్శనలో తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత తో పాటు, పిల్లలకు వేయవలసిన వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పిస్తారు.ఈ ప్రోగ్రాం లో భాగంగా, వైద్య సిబ్బంది, ప్రతి సెంటర్ మరియు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఓ ఆర్ ఎస్ కార్నర్ ఏర్పాటు చేస్తారు.ఇంటింటి సందర్శనలో 0-5 సంవత్సరంలోపు పిల్లలు ఎవరైనా డిహైడ్రేషన్ కండిషన్, లేదా కనుబొమ్మలు లోపలికి ఉండడం, నోరు ఎండిపోవడం పోవడం, మూత్రం తక్కువగా రావడం, చర్మం సాగుదనం తక్కువగా ఉండటం, కనుగుడ్లు లోపలికి ఉండడం ఒంటి లక్షణాలు, పిల్లలకు ఉన్నట్లయితే వీరిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లేదా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి,లేదా జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్. తన్వీర్ రిజ్వానా,డాక్టర్ ప్రసూనారాణి, జిల్లా ఆస్పత్రి వైద్యాధికారులు, డాక్టర్ చైతన్య జ్యోతి డాక్టర్ శ్యామ్, డాక్టర్ అశోక్, డాక్టర్ సౌమ్య, మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది కే మధుసూదన్ రెడ్డి,టీ. వరలక్ష్మి, నరేంద్రబాబు, భారతి, స్వర్ణలత, షేకమ్మ ఆశలు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

**• అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత**





**అక్షర వేదం/గద్వాల్ జూన్ 16:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కి జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల కొరత గురించి జోగులాంబ గద్వాల జిల్లా అఖిలపక్ష కమిటీ, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక మరియు తల్లుల కమిటీ తరపున విన్నపము.రాష్ట్రంలో దేశంలోనే విద్యాపరంగా వెనుకబడిన జిల్లాగా మన ప్రాంతం ఉండడం దుర దృష్టకరం. ముఖ్యంగా కేటి దొడ్డి, గట్టు మండలాలలో విద్యా శాతం అక్షరాస్యత తక్కువగా ఉండడం ఆందోళనకరం బాలల హక్కుల పరిరక్షణ వేదిక, అఖిలపక్ష కమిటీ విచారణలో కేటి దొడ్డి మండలంలో నూరు మంది ఉపాధ్యాయులు, గట్టు మండలంలో 80 మందికి పైగా ఇంకా కొన్ని మండలాలలో ఉపాధ్యాయులు కొరత ఉందని మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. దానికి సంబంధించి సమాచారాన్ని మీ ముందు ఉంచుతున్నాము. ఈ రకంగా పరిశీలిస్తే మొత్తం జిల్లాలో 1500 మంది ఉపాధ్యాయుల కొరత ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాం.అసలే ప్రభుత్వ బడులకు ప్రజలు తమ పిల్లలను పంపని పరిస్థితి, ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల పుట్టుకొచ్చి విపరిమితమైన ఫీజుల పెంపుదలతో పేదల నడ్డి విరుస్తు న్నారు. వాటి మీద సరైన పర్యవేక్ష ణ కావాల్సి ఉంది. ఫీజుల నియంత్రణ, విద్యాహక్కు చట్టం అమలుచేయడం లేదు. ప్రతి పాఠశాలలో 25% పేద విద్యార్థు లకు ఉచిత విద్య అమలుకు నోచుకోవడం లేదు. మౌలిక వసతులు లేవు, ఇన్చార్జి డిఈఓలతోనడుపుచున్నాము. ప్రభుత్వం పాఠశాలలో ఉపాధ్యా యుల కొరత పిల్లల సంఖ్య పరిపూర్ణంగా లేరు. కనుక ఉపాధ్యాయుల భర్తీ చేయని పరిస్థితి ఉంటే గతంలో మాదిరి విద్యా వాలంటరీలను తక్షణము అవసరాలకు అనుగుణంగా నియమించాలని కోరుచున్నాము. శాశ్వత పరిష్కారము చేయని పక్షంలో విద్య వాలంటీర్లను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.జోగులంబ జిల్లాలో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించుట. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేస్తున్న ఏకోపాధ్యాయ పాఠశాలలను తిరిగి తెరిపించుట. ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించలేని పక్షంలో విద్యా వాలంటీర్లను నియమించుట.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు, చాకలి ఆంజనేయులు, ఆటో మక్బుల్, మాచర్ల ప్రకాష్, సిపిఎం వెంకటస్వామి, అతికూర్ రహిమాన్ మోహన్ రావు శంకర్ ప్రభాకర్, దండోరా ఆంజనేయులు, ఎస్పీ, హనుమంతు, నందిన్నె వీరన్న, అనిమిరెడ్డి, చిన్నపాడు ఆంజనేయులు ఎల్కూరు భాస్కర్, సాయికుమార్, జయన్న, విద్యార్థి నాయకులు యూనస్, తీర్మల్, చాందు పాషా, సవిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలపై జిల్లా వైద్య అదికారులు సమీక్ష సమావేశం





**అక్షర వేదం/జోగులంబ గద్వాల్ ప్రతినిధి 16:** గద్వాల జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్ కే.సిద్దప్ప మరియు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్.ఇందిరా అధ్యక్షతన సోమవారం అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ సంఖ్య పెంచా లని,అదేవిధంగా కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి కేసులను రిఫర్ చేయకుండా అత్యవసరమైతేనే, క్రిటికల్ కేసులను మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయాలని.తెలిపారు.రోగులతో మాట్లాడేటప్పుడు వైద్య సిబ్బంది మంచిగా మాట్లాడాలని తెలిపారు.ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల మందులు ఉన్నాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు త్వరగా చికిత్సలు అందజేయడం వల్ల, మాతృ మరణం మరియు శిశు మరణం లు నివారించవచ్చని వైద్యాధికారులకు సూచించారు.ప్రమాదకర గర్భిణీ స్త్రీలకు సత్వర సేవలందించాలని అదేవిధంగా కాన్పు అయిన 42 రోజుల వరకు బాలింతకు సేవలు తప్పనిసరిగా అందించాలని తెలిపారు.ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి సోమవారము మరియు గురువారము ఇప్పటినుంచి కాన్పైన స్త్రీలకు ట్యూబక్టమీ ఆపరేషన్ లు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తారని,అదేవిధంగా ప్రజలకు పాలియేటివ్ కేర్ మరియు టి డి హబ్ సేవలు మెంటల్ హెల్త్ సేవలు తప్పనిసరిగా అందించాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సత్వర సేవలందించాలని వైద్య సిబ్బందిని కి తెలిపారు.ఈ సమీక్షలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ తన్వీర్ రిజ్వాన, డాక్టర్ ప్రసూనారాణి, డాక్టర్ సంధ్య కిరణ్ మై, డాక్టర్ చైతన్య జ్యోతి, డాక్టర్ వంశీ, డాక్టర్ చైతన్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది కె. మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు, టీ. వరలక్ష్మి, భారతి పాల్గొన్నారు.

# డా.రఘు చిట్నేని నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో82వ జ్ఞాన యజ్ఞము

**- హనుమాన్ చాలీసాపై వ్యాఖ్యానం ప్రబోదక్:చీలమంతుల చత్రపతి**



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 16:** డా.రఘు చిట్నేని ఆద్వర్యంలో (హనుమాన్ చాలీసా పై వ్యాఖ్యా నం)లో పాల్గొన్నా డాక్టర్ రఘు మరి యుకోరుట్ల మెట్‌పల్లి మరియు వివిధ గ్రామల ప్రజలుపాల్గొన్నారు,డాక్టర్ రఘు మాట్లాడుతు "బల బుద్ధి విద్యా దేహు మోహి, హర హు కలేష విఖార్"ఇదే హనుమంతుని వరం – శక్తి, జ్ఞానం,సమ స్యల విమోచనం.ఇవే ప్రజల ఆకాంక్షలు కూడా అని డాక్టర్ రఘు అన్నారు

# ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**● బూత్ స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు,ఆకేపోగు రాంబాబు**



అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 16: మోసపూరితమైన హామీలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని బీఎస్పీ.జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు.అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని పులికల్ గ్రామం,లో సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ బూత్ స్థాయి సమావేశంను ఏర్పాటు చేశారు.అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు,శశి వర్మ తేజ,ఏర్పాటు చేసిన సమావేశంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పూలే,అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు.మహనీయులు కలలు గన్న ఆశలు,ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్.బీ.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా సాధించ వచ్చు అని అన్నారు.గ్రామ స్థాయి ప్రజలకు పూలే దంపతుల నుండి బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సీ రామ్ వరకు చరిత్రను బోదించాలని సూచించారు. కాన్సీ రామ్ తన రాజకీయ చరిష్మాతో ఒక సామాన్య మహిళా బెహెన్ మాయావతిని 4 పర్యాయలు ఉత్తర్ ప్రదేశ్,కు ముఖ్యమంత్రిని చేశారాని,ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.నిరంతరం పిడిత వర్గాల కొరకు పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. మహనీయుల సిద్ధాంతం మరియు చరిత్రను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే కాకుండా అధికారంను కైవసం చేసుకోవచ్చని అన్నారు.నేటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నాయని విమర్శలు చేశారు.క్షేత్ర స్థాయి సమావేశంలో, రవి,భాను, అనిల్,మున్నా, నవీన్,సైలెందర్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా గీతం నేడు నిత్యం ప్రతిధ్వనిస్తుంది

**● కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి ● 'జయహొ తెలంగాణ' పేరిట తెలంగాణ ఆవిర్భావ వేడుకలు**





హైదరాబాద్, జూన్ 16 (అక్షర వేదం) : తెలంగాణ అభివృద్ధిలో వాతావరణ పరిశుభ్యం పర్యావరణ పరిరక్షణ కూడా భాగమేనని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి అన్నారు. ప్రభుత్వం మాత్రమే కాక ప్రజలు అందరూ తమ బాధ్యతగా భావించాలన్నారు. రవీంద్రభారతి ప్రధాన వేదికపై గ్లోబల్ ఈవెంట్స్ నిర్వహణలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం, 'జయహొ తెలంగాణ' పేరిట తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరిగాయి. నాట్య గురువులు శ్రీపాద ధనలక్ష్మి, కళ్యాణి శేఖర్, అనుష నేహా పట్నాయక్, తేజశ్రీ తదితరులు సంగీత గురువులు కళ్యాణి భువనేశ్వరి, శిరీష రమణి తదితరులు శిష్య బృందం తెలంగాణ ఉద్యమ పర్యావరణ పరిరక్షణ ప్రబోధిత జానపద శాస్త్రీయ నాట్యాలు గీతలతో వేదికను రస రంజితం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి పాల్గొని కళా కారులను సత్కరించి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా నేడు వాతావరణ కాలుష్యం పెరుగుతోందని దీనివల్ల పలు ఉపద్రవాలు సంభవించి కోట్ల జీవులకు ప్రాణ హాని కలుగుతోంది అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి వారూ ప్రతిన పూనాలి అని ఆయన చెప్పారు. జయ జయ తెలంగాణా గీతం నేడు తెలంగాణ నేలపై నిత్యం ప్రతిధ్వనిస్తుందని చెప్పారు. భారత్ వరల్డ్ రికార్డ్స్ స్థాపకుడు రమణారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సామాజిక ప్రయోజన కార్యక్రమాలు కళలు ద్వారా ప్రచారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా హాజరైన జబర్దస్త్ నటుడు గడ్డం నవీన్ ను వేదికపై సముద్రాల వేణుగోపాలాచారి, లయన్ కదిరి వెంకట రమణారావు, చకిలం సుధాకర్, పటాస్ ప్రవీణ్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాట్య గురువులు శ్రీపాద ధనలక్ష్మి, కళ్యాణి శేఖర్ సర్వసుద్ది, అనూష తమ్మినేని, నేహా పట్నాయక్, తేజశ్రీ, సంస్కృతి ముదుల్కర్, వందన మృదుల రాణి, సంగీత గురువులు నిమ్మగడ్డ కళ్యాణి, కెవిఎస్ఎల్.భువనేశ్వరి, శిరీష ఆత్మకూరు, రమణి జంధ్యాల, డాక్టర్ మజ్జి సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ చేయించడం అభినందనీయం

**● ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీ బాండ్‌లు అందజేత**

**● బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు**

అక్షర వేదం/కోరుట్ల జూన్ 16: జర్నలిస్టుల భద్రత కొరకు ఇన్సూ రెన్స్ చేయించడం అభినందనీయం అని భా రతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. టీయూడ బ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా ఆధ్వ ర్యంలో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పాల సీలు చేయించగా ఆ పాలసీ బాండ్లను సోమవారం రోజు డాక్టర్ రఘు చేతుల మీదుగా జర్నలిస్టుల కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రత కొరకే ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పా లసీలు చేయించడం ఎంతో అభినందనీ యం అని,ప్రజలకు ప్రభుత్వానికి అను సంధానకర్తలుగా ఉన్న విలేకరులకు ప్ర భుత్వం ద్వారా కూడా అందవలసిన స హాయ సహకారాల కోసం నేనెప్పుడూ పాటు పడుతా అని డాక్టర్ రఘు అన్నా రు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీ మ్,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజి ద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్ర వీణ్, గౌరవ సలహాదారులు దాసం కిష న్ ,క్యాషియర్ మక్సూద్,జాయింట్ సెక్రె టరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సె క్రెటరీ ఎండి సమీయుద్దీన్,కార్యవర్గ స భ్యులు పొనగాని మహేందర్,కుర్ర రాజేం దర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహె ల్ ,హైమద్, అఫ్రోజ్, బాశెట్టి హరీష్ విజ య సాగర్, సభ్యులు ఆదిల్ పాషా, ఆగ సురేష్,ఏసవేని గణేష్ ,ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన జువ్వాడి నర్సింగరావు



అక్షర వేదం/కోరుట్ల జూన్ 16: మెట్ పల్లి పట్టణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సం బంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచా ర్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కొబ్బరి కాయ కొట్టి ఇందిరమ్మ ఇం డ్ల పనులను ప్రారంభించారు. అ నంతరం ఆ యన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నిక ల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారు లందరికీ ఇందిరమ్మ ఇం డ్ల ప్రొసీడిం గ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందు లో భాగంగా శనివారంలబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూ మి పూజ కార్యక్రమం చేపట్టగా ఇ ట్టి కార్యక్రమంలో పాల్గొని కొబ్బరి కాయకొట్టి పనులను ప్రారంభిం చడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకు న్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మా ణాలు త్వరగా చేపట్టాలని కోరారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ వుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరా రు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కో సం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేర కు అర్హులైన లబ్ధిదారులకు ఇందిర మ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అంద జేయడమే కాకుండా అర్హులైన లబ్ధి దారులు అందరికీ కూడా రేషన్ కా ర్డులు మంజూరు చేస్తూ రేషన్ దు కాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియాన్ని పంపిణీ చేపట్టింద న్నారు కావున అర్హులైన ప్రతి ఒక్క రూ ప్రభుత్వ పథకాలను సద్వని యోగం చేసుకోవాలి కోరారు. ఈకా ర్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి న ర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం 6వ,7వ వార్డు ఇంచార్జీ లు బుర్ర మహేందర్, దేవులపల్లి శంకర్ , జాకీర్ తోపాటు కాంగ్రెస్ పా ర్టీ వివిధ హొదాల నాయకులు కా ర్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



అక్షర వేదం/వనపర్తి:రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా సోమవారం సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరి ని శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు . చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు సూచించారు. అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని చిన్నారెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు స్వీకరించాలని శ్రీహరి ని ఆశీర్వదించారు.



## వెల్లుల్లలో రైతు నేస్తం కార్యక్రమం

అక్షర వేదం/కోరుట్ల జూన్ 16: మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రా మంలో రైతు నేస్తం కార్యక్రమం రై తు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొన్న మెట్ పల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూ న గోవర్ధన్ మరియు వ్యవసాయ అధికారిని దీపిక, వ్యవసాయ మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధ ర్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, రైతులు,గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి వెడల్పుకై వినతి పత్రం అందజేత



అక్షర వేదం/కోరుట్ల జూన్ 16:మెటుపల్లి పట్టణంలోని వెల్లుల్ల గ్రామానికి వెళ్ళే మార్గంలో బ్రిడ్జి ద గ్గర గత 2, 3 సంవత్సరాల నుండి ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయి. బ్రిడ్జి వెడల్పు తక్కువ గా ఉండడం వలన చీకట్లో వెళ్ళే వాహనాలు ప్రమాదాలకు గురి అ వుతున్నాయి. బ్రిడ్జి వెడల్పు పెరిగి న యెడల ప్రమాదాలు జరిగే అవ కాశం చాలా వరకు నివారించవ చ్చును.కావున మెట్ పల్లి మరియు పరిసర ప్రాంత ప్రజల దృష్ట్యా మెట్ పల్లి నుండి వెల్లుల్ల వెళ్ళే మార్గం లో ఉన్న బ్రిడ్జి వెడల్పు పెంచగలర ని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కి వినతి పత్రం ఇచ్చిన మెట్ పల్లి పట్టణ 7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్,ఇట్టి కార్యక్రమంలో ఖయూ మ్ మరియు రాజగోపాల్ పాల్గొన్నారు

## ఎంఎల్ఏ వివేక్‌కు కేబినెట్‌లో స్థానం కలిపించినందుకు పలువురికి పాలాభిషేకం



అక్షర వేదం/భీమారం జూన్ 16: మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్ , బూనేని సుధాకర్ , బానోత్ విజయ్ లు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కేబినెట్ లో స్థానం కలిపించినందుకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో భీమారం మండల నాయకులు తోట శ్రీరాములు, వేల్పుల శ్రీనివాస్, సూరం శ్యామ్ సుందర్ ,కోట రమేష్ , కోట రాజేష్, జనగామ తిరుపతి, దుర్గం సంపత్,గట్టయ్య మహిళా నాయకురాలు జాడి రమాదేవి, జనగామ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్‌లో ఉచిత యోగ శిక్షణ

అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 16: రాబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో సింగరేణి ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ పద్మజ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ డాక్టర్లకు మరియు సిబ్బందికి యోగ ట్రేనర్ భాగం సీతామహాలక్ష్మి యోగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించబడతాయని సీతా మహాలక్ష్మి తెలిపారు.





## కోటపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామం వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలి

**అక్షర వేదం/కోటిపల్లి జూన్ 16:** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామం ఎన్ హెచ్ 63 రహదారిలో ఉన్న లక్ష్మీపూర్ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలని సిపిఎం పార్టీ బృందం బస్సు డిపో మేనేజర్ శ్రీనివాసులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఎన్ హెచ్ 63 లక్ష్మీపూర్ గ్రామం వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపకపోవడం వల్ల అన్నారం,అర్జునగుట్ట, రాపనపల్లి,వెల్మపల్లి, లక్ష్మీపూర్ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుంది.ఈ ఐదు గ్రామాల ప్రజలకు ఆర్టీసీ సౌకర్యం ఉండాలంటే లక్ష్మీపూర్ బస్ స్టాప్ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలని కోరారు.డి ఎం సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోడంకి చందు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు,దుంపల రంజిత్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర వేదం/నల్లబెల్లి ప్రతినిధి:** 2009-10 జెడ్ పి హెచ్ ఎస్ శనిగరం ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక పాఠశాలలో జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు ఉన్నత స్థితిలో ఉండాలంటే ఉన్నత విలువలతో కూడిన విద్యను అంది పుచ్చుకున్న వారే ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. అంతే కాకుండా ఇలాంటి ఆత్మీయ సంబంధాలు గురు శిష్య సంబంధాలను పెంపొందిస్తాయని, మానవ సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో నాటి విద్యార్థులకు బోధించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సాల్మన్, సమ్మయ్య, ప్రతాపగిరి శ్రీనివాస్, పి. శ్రీనివాస్, మంజుల, శ్రీదేవి బాను, విజయ లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఎస్పీని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్16 :** కాటారం నూతన డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను మహా ముత్తారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలనుపాకలో భూభారతి రెవెన్యూ సదస్సు

**అక్షర వేగం/యాదాద్రి భువనగిరి జిల్లా, జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం రోజున భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు మొత్తం 241 దరఖా స్తులు రావడం జరిగినది. రేపు భూభారతి రెవెన్యూ సదస్సు టంగుటూరు గ్రామంలో నిర్వహించబడును అని మండల తహశీల్దార్ అంజనేయులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రగతి విజ్ఞాన్ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 16:** జగిత్యాల మండలం పొలాస గ్రా మంలోని ప్రగతి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీ డియం పాఠశాలను సోమవారం తె లంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎ మ్మెల్సీ కల్వకుంట్ల కవిత రిబ్బన్ క ట్ చేసి సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి పాఠశాలను ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవితమాట్లాడుతూ పిల్లలకు అత్యాధునిక విద్యా అం దించాలని కరస్పాండెంట్ కొలిచా ల శ్రీకాంత్ శర్మ మరియు ఉపాధ్యా యులకు సూచించారు.పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మె ల్సీ కవిత ని కరస్పాండెంట్ శ్రీకాం త్ శర్మ, కుటుంబ సభ్యులు పూల బోకే మెమోంటో అందించి శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోజడ్పీ మాజీ చైర్మ న్ దావా వసంత సురేష్,గనవేని మల్లేష్ యాదవ్,సత్య నారాయణ, పాలేపు వెంకటేశ్వర్లు, శ్రీధర రాజ శే ఖర్, బొద్దుల పోచ మల్లయ్య, రా ము శర్మ,రాధ కృష్ణ, రాఘవ శర్మ శీలం ప్రియాంక ప్రవీణ్ కొలముల శారదా రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ జాబితాలో అవకతవకలు

- నాయకులకు ఇందిరమ్మ ఇల్లు ఎంక్వయిరీ చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక



**అక్షర వేదం/వనపర్తి:** సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు నాయకులు ఇందిరమ్మ ఇళ్ల జాబితాపై ఫిర్యాదు చేశారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే కల్పించుకుని ఇందిరమ్మలలో కమిటీలదే ఫైనల్ అని, ఏదైనా ఉంటే లిస్టులో వాటిని మీరే గుర్తించి చెప్పండి తీసివేస్తాము అని చెప్పడంతో వారం రోజుల్లో రుజువు చేస్తామని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి పట్టణంలో పలుమార్లు జాబితాను మారుస్తూ, ఆఖరిగా బీదవారి పేర్లు తీసి వేసి నాయకుల బంధువులకు, కోటీశ్వరులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం దేనికి సంకేతం అని. ఇలాంటి పర్యవేక్షణ లేకుండా నాయకులు చెప్పిన జాబితా ఓకే చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పై అధికారులకు ఫిర్యాదు చేసి అన్ని పార్టీలతో కలిపి ధర్నాకు పిలిపినిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్,గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, మాజీ కౌన్సిలర్ కొండన్న, గడ్డం మీది గోపాల్, శాంతన్న, శివకుమార్ కృష్ణయ్య దేశి నాగరాజు, రామస్వామి, కురుమూర్తి , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకు వెదురు సరఫరా చేయాలి...


- రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి



**హైదరాబాద్, జూన్ 16 (అక్షర వేదం) :** వెదురు వృత్తిదారులకు తక్కువ ధరకు వెదురు సరఫరా చేయాలని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు లేఖ ద్వారా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో వెదురు ఆధారిత ఉత్పత్తులు తయారు చేస్తూ 1.50 లక్షల మంది జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 326 ప్రకారం ఒక్కో వెదురు వృత్తిదారుడికి 2 వేల వెదురు బొంగులను ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేయాల్సి ఉందన్నారు. కానీ ప్రభుత్వం వృత్తిదారులకు అందుబాటులో లేనంతగా వెదురు ధరలు పెంచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పోల్చితే తెలంగాణలో వెదురు ధరలు దాదాపు రెట్టింపు ఉన్నాయన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్నామని చెప్తోన్న ధరలతో పోల్చితే బహిరంగ వేలంలో తక్కువ ధరలకు వెదురు విక్రయిస్తోందన్నారు. తెలంగాణలో స్పెషల్ క్లాస్ వెదురు ధర రూ.61, ఫస్ట్ గ్రేడ్ ధర రూ.50, సెకండ్ గ్రేడ్ ధర రూ.31 ఉండగా ఆంధ్రప్రదేశ్ లో స్పెషల్ క్లాస్ వెదురును రూ.42కు, ఫస్ట్ గ్రేడ్ రూ.29, సెకండ్ గ్రేడ్ రూ.18కి మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఏపీతో పోల్చితే ధరల్లో వ్యత్యాసం కారణంగా ఒక్కో లారీ వెదురుపై వృత్తిదారులు రూ.50 వేలు అధనంగా చెల్లించాల్సి వస్తోందన్నారు. ముడి సరుకు కోసం ఇంత ఎక్కువగా ఖర్చు చేయలేక పలువురు వృత్తిదారులు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు వెతుక్కుంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వారికి అండగా నిలవకపోతే తెలంగాణలో వెదురు వృతి పని చేసే వారే లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వెదురు వృత్తిదారుల సమస్యలను అర్థం చేసుకొని తక్కువ ధరకు వెదురు సరఫరా చేయాలని లేఖలో కోరారు.

## ప్రాజెక్ట్ ఆఫీసర్‌ను కలిసిన ఆదివాసీలు నాయకులు, మాజీ ఎంపీపీ గురుసింగ బాపు

**అక్షర వేగం/మహదేవపూర్, జూన్ 16:** ఈరోజు మహదేవపూర్ మండలము అన్నారం,కుంట్లం గ్రామ ఆదివాసిలు ఏటూరు నాగారం లోని గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా ను కలిసి ఇందిరా సౌర గిరి వికాస పథకం మంజూరి విషయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ నాయకులు ఆదివాసి వికాస పరిషత్ భూపాలపల్లి అధ్యక్షుడు మాజీ ఎంపీపీ గురుసింగ బాపు, కుడిమెత చిన్న సమ్మయ్య మాజీ ఉపసర్పంచి దూనె సమ్మయ్య ఆదివాసి యూత్ రిపోర్టు కోరితే రవితేజ, ఆలం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫిల్టర్ బెడ్ వద్ద తాగునీటి క్లోరినేషన్ శాతం పరిశీలన

- ఒక మార్పు - అభివృద్ధికి మలుపు 100 ప్రణాళికలో భాగంగా...



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 16:** మెట్ పల్లి పట్టణములో మున్సి పల్ కమిషనర్ టి మోహన్ ఆదే శాలతో పట్టణంలోని త్రాగునీరు స రఫరా చేసే వాటర్ ట్యాంకుల లోపల శుభ్రం ( కడగ డం) జరిగింది.మ రియు 9వ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్ర జలకు అవగాహన అక్కడ ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉన్నందున ఆ నీరును తొలగించి కూలర్లు బోర్ల పె ట్టడం జరిగింది. వర్షం పడి గుంతలు ఏ ర్పడడం వలన గుంతలలో మట్టి పోసి నేర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మా ట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలోని త్రా గునీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకుల లోప ల శుభ్రం (కడగడం)జరిగిందని మ రియు ఫిల్టర్ బెడ్ వద్ద తాగునీటి క్లోరినే షన్ శాతాన్ని పరిశీలించడం మరియు ప్ర తి వార్డులో త్రాగు నీటి క్లోరినేషన్ శాతా న్ని పరిశీలించడం జరుగుతుందని తెలి పినారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వా టర్ ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ వే యాలని సిబ్బందికి ఆదేశించడం జరిగిం దని ఫిల్టర్ బెడ్ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదే శించినారు పట్టణంలో వాటర్ లీకేజీలు ఎక్కడైనా ఉంటే వెంటనే చేపట్టాలని తెలిపినారు. వాటర్ ట్యాప్ కనెక్షన్ ఆన్లై న్ కాన టువంటివి ప్రతిరోజు ఆన్లైన్ చే యాలని ఆదేశించినారు.మరియు 9వ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికర మైన చెత్త గురించి ప్రజలకు అ వగాహన చేసి తడి పొడి చెత్తను వేరుచేసి మున్సి పల్ వాహనాలకు అందివ్వాలని కోరడం జరిగింది. డి ఈ నాగే శ్వరరా వు,ఏఈ తిరుపతి, ఇన్చార్జ్ సాని టరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెం ట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,టీఎంసీ సోమిడి శివ, ఇంచార్జ్ పిట్టర్ ఆకుల నరసయ్య, ఎండి నిజాం, అశోక్ న రేష్ రమేష్ ,ఆర్పి లలిత, పట్టణ సమైక్య సంఘం సభ్యులు శంకరమఠం పాల్గొన్నారు

## నాగవరంలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కలెక్టర్ ఆదర్శ సురభి

- రైతులతో మాట్లాడనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**అక్షర వేదం/వనపర్తి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం పై సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా రైతులతో మాట్లాడడం జరిగింది. ఈరోజు నుండి ఏడు రోజుల్లో రైతుల అకౌంట్లో నేరుగా 9200 కోట్లు జమ చేయడం జరుగుతుంది అని అన్నారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో గల ఆయా రైతు వేదికల్లో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో ప్రతి గ్రామం నుంచి అందరు రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి వనపర్తి మండలం నాగవరం రైతు వేదికలో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.వ్యవసాయ శాఖ అధికారుల నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలోని రైతు వేదికల్లో నిర్వహించే రైతులు, రైతు సంఘం నాయకులతో పాటువనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ చిచ్చారెడ్డి మాజీ ఎంపీపీ వనపర్తి జిల్లా దిశ కమిటీ నెంబర్ శంకర్ నాయక్ దిశా కమిటీ నెంబర్ ధనలక్ష్మి స్థానిక మాజీ కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం యాదగిరి వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వ్యవసాయ వనపర్తి మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ ప్రభుత్వ అధికారులు జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

- చిన్నారులను అంగన్వాడి కేంద్రంలలో చేర్పించండి: సిడిపిఓ వాణిశ్రీ



**అక్షర వేదం/జగిత్యాల(బీర్పూర్) జూన్ 16:** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో ధర్మపురి ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీమతి వాణిశ్రీ ఆధ్వర్యంలో అర్పపెల్లి సారంగాపూర్ మండల్, రేకులపల్లి బీర్పూర్ మండల్లో అంగన్వాడి సెంటర్స్ లో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ వాణిశ్రీ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడి స్కూల్ కి పంపించాలని ప్రీస్కూల్ విద్యా విధానంలో పిల్లలకు 80% వరకు వారి బ్రెయిన్ డెవలప్ అవుతుందనీ తెలియజేశారు.రెండున్నర సంవత్సరానికి అలవాటు చేయాలని మదర్స్ ని కోరారు. సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ సమయపాలన పాటిస్తూ తల్లుల యొక్క సలహాలను కూడా తీసుకొని వారు అంగన్వాడి సెంటర్లో పరిశుభ్రతను పాటిస్తూ ప్రీస్కూల్ పిల్లల సంఖ్య పెంచుకునేందుకు పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు .పూర్వ ప్రాథమిక విద్యలో ఉన్నటువంటి సిలబస్ లో వున్న అంశాల గురించి వివరించారు. ప్రీస్కూల్ గురించి కొద్దిగా తెలుసుకున్న తల్లులందరూ తప్పకుండా అంగన్వాడి సెంటర్లకి మా పిల్లలందరినీ పంపిస్తామని వాళ్లు తీర్మానం చేసుకున్నారు. ప్రైవేట్ స్కూల్లో పిల్లలకు చాలా రకాల ఇబ్బందులు అవుతున్నాయని వాళ్ళు చెప్పారు. కొత్తగా నమోదు అయిన పిల్లలకు అందరికీ అక్షరాభ్యాస కార్యక్రమా లను నిర్వహించారు తల్లులందరూ చాలా సంతోషం వ్యక్తం చేశారు. సఖి సెంటర్ నుండి శారదా మాట్లాడుతూ సఖి, 181 గురించి సఖి అందించే ఐదు రకాల సేవలు గురించి వివరించడం జరిగింది.బీర్పూర్ సెక్టార్ సూపర్వైజర్ శైలజ, సారంగాపూర్ సూపర్వైజర్ లతా, సఖి కేంద్రం శారద,ఎంఈఓ నాగభూషణం , స్కూల్ టీచర్స్ హేమలత,రజిత, జనార్ధన్, నారాయణరెడ్డి, అక్షయ్ ,వివో సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ రమ, లక్ష్మి, విజయలక్ష్మి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఫెయిల్ అయిన విత్తన పత్తి రైతుల జాబితాను కలెక్టర్‌కు నివేదిస్తాం



**● ఫెయిల్ అయిన విత్తన పత్తి రైతులు నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో మీ పేర్లు నమోదు చేసుకోండి ● విత్తన పత్తి రైతు సమస్యలను పరిష్కరిస్తామన్న రైతు కమీషన్**

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 16:** ఎన్.హెచ్.పీ ఎస్.జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ గద్వాల జిల్లాలో ఫెయిల్ అయిన విత్తన పత్తి రైతుల జాబితాను త్వరలోనే జిల్లా కలెక్టర్,కి నివేదిక అందజేస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జోగులాంబ గద్వాల జిల్లాలో విత్తన పత్తిని సాగు చేస్తున్న రైతులు వారి సమస్యలను పరిష్కరిస్తామని గత కొద్ది రోజుల క్రితం రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో,ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కంపెనీ మరియు సీడ్ ఆర్గనైజర్ల చేతిలో రైతులు అనేక రకాలుగా మోసపోతూ నష్టాల బారిన పడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి గారికి అట్టి సమస్యలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వివరించి,వినతి పత్రాన్ని అందజేశామని,దీనికి వారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పాస్,ఫెయిల్,తో సంబంధం లేకుండా రైతులకు డబ్బులు ఇవ్వాల్సిందేనని, యజమాన్య,హక్కులను రైతులు కోల్పోవాల్సిన అవసరం లేదని జి.ఒ.టి. అనేది కంపెనీలు,తమకు తాము వెసులుబాటు కల్పించినదే కానీ,పాస్ మరియు ఫెయిల్ పూర్తి బాధ్యత కంపెనీలు భరించి, రైతులకు డబ్బులు చెల్లించాలని తెలిపారు. ఒప్పంద వ్యవసాయం చేయాలనుకునేవారు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,రైతుకు సరైన దిగుబడి రానట్లయితే వారు ఇచ్చిన హామీ మేరకు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని రాష్ట్ర రైతు కమీషన్ చెప్పిందని అన్నారు. ఫెయిల్ అయిన విత్తన పత్తి రైతులు,రైతు పేరు,లాట్ నంబర్ గ్రామం,ఆర్గనైజర్,పేరు పూర్తి వివరాలను నేరుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో అందజేస్తే అన్ని వివరాలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్,కి నివేదిక అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాస్ అయిన,ఫెయిల్ అయిన,ఏ,పంట అయినా సరే కంపెనీలు మాత్రం రైతుకు ధర చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. అలాగే భూమిని కోల్పోయిన రైతులు కూడా రైతు యొక్క పూర్తి వివరాలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంకు అందజేస్తే వాటి వివరాలను కమీషన్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యపై పోరాడడానికి కృషిచేసి రైతుకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు వెంకట్రాములు,జిల్లా కార్యదర్శి లవన్న,గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్,చిన్న రాముడు,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న హత్యా కాండము వెంటనే ఆపాలి

**● మావోయిస్టుల పార్టీతో శాంతి చర్చలు జరపాలి ● సి.పి.ఐ.ఎం.ఎల్ .న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు జమ్మి చెడు కార్తీక్**




**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 16:** సి.పి.ఐ.ఎం.ఎల్. న్యూ,డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో,గద్వాల జిల్లా కేంద్రంలో కృష్ణవేణి చౌరస్తా నందు ఆపరేషన్ కగార్ ఆపేయాలని శాంతి చర్చల కమిటీ పిలుపు మేరకు గోడపత్రిక విడుదల చేయడం చేశారు. మహా ధర్నా జూన్ 17,న ధర్నా చౌక్ ఇందిరా పార్క్ హైదరాబాదు,లో జరిగే మహాధర్నాకు పెద్ద ఎత్తున కదలాలని కోరుతూ ప్రజా సంఘాలు ఆపరేషన్ కగార్,పేరిట కొనసాగిస్తున్న,హత్యా కాండము వెంటనే ఆపాలి. మావోయిస్టు,ల పార్టీతో దశరధిగా శాంతి చర్చలు జరపాలి. ఆపరేషన్ కాగారి,పేరిట 2024 జనవరి నుండి మావోయిస్టులను అణిచివేసే పేరిట ప్రారంభించిన యుద్ధం ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు హత్యాకాండను కొనసాగిస్తుంది గత 17,నెలల్లో చంపి వేసిన దాదాపు 450,మందిలో మూడో వంతుకు పైగా ఆదివాసులే ఉన్నారు. అభివృద్ధి పేరిట రాజ్యాంగం చట్టాలలో పేర్కొన్న ఆదివాసుల హక్కులను కాలరాశి వేయుట జరుగుతుంది. అక్కడి ప్రకృతి వనరులు ఖనిజ సంపదను స్వదేశీ,విదేశీ,కార్పొరేట్లకు దారి దత్తం చేయుట లక్ష్యంగానే ఈ హత్యకాండ సాగుతుంది. మోస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి సహా 28 మందిని మే,21న చంపిన తర్వాత రెండవ రోజునే లాయరు లోహాలు ఖనిజాల కంపెనీకి 2.057,ఎకరాల అప్పగిస్తూ ఒక లక్ష 23,000 చెట్లను నరకడానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇవ్వటం యాదృచ్ఛకం కాదు,ఆదివాసులను అక్కడి నుండి తరిమి వేయటానికి అన్ని విధాల ప్రయత్నాల దాడిలో భాగంగానే ఈ యుద్ధం కొనసాగుతుంది అన్ని తరగతుల ప్రజల హక్కులపై మోడీ ప్రభుత్వం సాగిస్తున్న ఫాసిస్టు దాడిలో ఇది భాగమే అని అన్నారు. ఆపరేషన్ కాగారి పేట సాగుతున్న హత్య కాండను,ఆపాలని ప్రారంభం నుండి హక్కుల సంఘాలు ప్రగతిశీల మేధావులు కోరుతూనే ఉన్నారు. మార్చి 24,2025,న హైదరాబాదు,లో జరిగిన మేధావుల సమావేశంలో,ఆపరేషన్ కగార్,ను ఆపి శాంతి,చర్చల ద్వారా మధ్య భారతంలో శాంతి యుత వాతావరణం మేల్కొల్పాలని కేంద్ర ప్రభుత్వానికి మావోయిస్టు పార్టీకి విజ్ఞప్తి చేసింది. ఈ ప్రయత్నాన్ని కొనసాగించడానికి జస్టిస్.బి.చంద్రకుమార్ చైర్మన్గా శాంతి చర్చల కమిటీ ఏర్పడింది. దీనికి స్పందనగా ప్రభుత్వంతో శాంతి చర్చలకు తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ మార్చి 28న మావోయిస్టు పార్టీ ఒక ప్రకటన చేసింది అప్పటినుండి మరో నాలుగు ప్రకటనలు ఒక ఇంటర్వ్యూలో శాంతి చర్చల విషయంలో,తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ ప్రకటించింది. శాంతి చర్చలకు సానుకూల వాతా వరణానికి కాల్పుల విరమణ ప్రకటించి చర్చలలో ఆయుధాలతో సహా చర్చించుటకు బేసరత్తుగా శాంతి చర్చలకు తమ సంసిద్ధతను ప్రకటించారు. శాంతి చర్చల కమిటీ ప్రధాన ఉద్దేశం ప్రాణ నష్టం జరగకుండా చూడడం ఇరుపక్షాల సాయిధ దర్శనం అనేక సందర్భాలలో అమాయకులు బలవుతున్నారు. ప్రాణం పోతే మళ్ళీ రాదు ఈ విధంగా ఎవరు చనిపోయిన బాధాకరమే సాయుధ ఘర్షణలో,ఏ,ఒక్కరు చనిపోకుండా చూడాలని అందుకు శాంతి చర్చలు ఒకటే మార్గమని ప్రభుత్వం శాంతి చేర్చాలకు ముందుకు వస్తే సాయిధ దర్శన నివారించి ప్రాణ నష్టం నివారించవచ్చని మేము భావిస్తున్నాం. ప్రభుత్వం మావోయిస్టుల డిమాండ్లను సాను కూలంగా పరిశీలిస్తే,శాశ్వత శాంతి సాధ్యమని నమ్ముతున్నాం,కేంద్రం ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వలన అనేక మంది చనిపోవుట సాగుతూనే ఉంది. అంతేగాక రాజ్యాంగం చట్టాలకు వ్యతిరేకంగా ఆపరేషన్ కగారి,పేరు జరుగుతున్న హత్యా కాండము ఆపనట్లయితే ఇది దేశంలో ఇతర ప్రాంతాలకు ఇతర ప్రజా సమూహాలకు విస్తరించే ప్రమాదం ఉంది. అందువలన రానున్న ముప్పును గుర్తించి దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత కర్తవ్యం ప్రజల పైన సమాజం పైన,ఉన్నది. ఆది వాసులతో,సహా మావోయిస్టు పార్టీ నాయకులు,కార్యకర్తలు,నిర్మూలించి ఆపరేషన్ ఆపి కాల్పుల విరమణ మోడీ ప్రభుత్వం ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు వెంటనే ప్రారంభించాలని ప్రజా సంఘాలు నాయకులు జిల్లా కేంద్రం కృష్ణవేణి చౌకులో గోడ పత్రికను విడుదల చేశారు. టిపిఎఫ్, నాగన్న,రైతన్న సమితి గోపాల్ యాదవ్ గంజిపేట కోళ్ల అంజి,ప్రవీణ్,ప్రేమ రాజ్,పవన్,పాల్గొన్నారు.

# పంగిడిపల్లి విద్యార్థులకు షూస్, సాక్సుల పంపిణీ



**కమలాపూర్, జూన్ 16 (అక్షర వేదం) :** ఎంపియుపిఎస్ పంగిడిపల్లిలో విద్యార్థులకు షూస్, సాక్సులు పంపిణీ కార్యక్రమం జరిగింది. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ పంపిణీ కార్యక్రమంలో కార్యక్రమ ముఖ్య అతిథి కె.శ్రీధర్ మండల విద్యాధికారి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి హాజరైన జడ్పీహెచ్ఎస్ కమలాపూర్ బాయ్స్ కాంప్లెక్స్ హెచ్ఎం శివప్రసాద్, గ్రామ పెద్దలు వలిగే సాంబారావు చెలిక శ్రీనివాస్, డాక్టర్ రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ రాధ, భాస్కర్ రావు, శ్రావణ్, పాఠశాల ఉపాధ్యాయులు కురిమిళ్ళ సారయ్య, అలిగిరెడ్డి రాజేందర్ రెడ్డి, కత్తి రజిని, వేశాల వెంకట రాజం, కందికొండ శంకర్ అంగన్వాడీ టీచర్స్ గుబిరే రజిత, చామంతి, విద్యార్థులకు షు, సాక్స్ లు అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ పాఠశాల పూర్వ విద్యార్థి వాడికారి రాజేష్ , వాడికారి తండ్రి భాస్కర్ రావు పంగిడిపల్లి గ్రామ వాస్తవ్యులు తను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ఈ విద్యా సంవత్సరం ఎంపియుపిఎస్ పంగిడిపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ తన గత స్మృతులను గుర్తు చేసుకుంటూ తను చదువుకున్న పాఠశాల మీద అభిమానంతో షూస్, పంపిణీ చేయదలచానన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య దిన దినం తగ్గిపోతుందని గమనించి షూ, సాక్సులు పంపిణీ చేయడం ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇచ్చినట్లుగా ఉంటుందన్నారు. అంతే కాకుండా మన ఊరి బడిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో గతంలో లాగానే విద్యార్థులతో పాఠశాల నిండుగా ఉండి కళ కళలాడాలనే తలంపుతో, తాపత్రయంతో విద్యార్థులకు షూ సాక్సులు అందజేశానన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల కనీస అవసరాలు చాలా ఉన్నాయని, కొంతమంది నిరుపేదల విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్నారని వారికి కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి గ్రామంలో ఉండబడే దాతలు తోడ్పాటును అందించి, మన ఊరి బడిని కాపాడుకునేందుకు బాటలు వేయాలని, అంతే కాకుండా ధర్మా నగర్, పంగిడిపల్లి గ్రామం నుండి విద్యార్థులు రావడానికి రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారని వారికి రవాణా సౌకర్యం కోసం ఆటోను అరేంజ్ చేస్తే దాదాపు 20 మంది విద్యార్థులు పాఠశాలకు రావడానికి సిద్ధంగా ఉన్నారని, ఈ రవాణా సౌకర్యం అందించడంలో పంగిడిపల్లి గ్రామంలోని పెద్దలు, దాతలు ముందుకు రావాలని విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండి వెలవెలబోతున్న మన ఊరి బడికి జీవం పోయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీధర్, కమలాపూర్ బాయ్స్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శివ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం వాడికారి రాజేష్ తండ్రి భాస్కర్ రావుని అభినందించారు.



## 11 ఏళ్ల ప్రధాన మంత్రి మోదీ ప్రభుత్వ సంకల్పంతో సహకారం

**అక్షర వేదం/వడ్డేపల్లి/అలంపూర్ జూన్ 16:** భారతీయ జనతా పార్టీ,ఆదేశాల మేరకు,ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం,సంకల్ప సహకారం కార్యక్రమంలో,వడ్డేపల్లి మున్సిపాలిటీలో పార్టీ కార్యాలయంలో భాగంగా బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు బోయ రామకృష్ణ ఆధ్వర్యంలో,కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మోడీ ప్రభుత్వ సంకల్పంతో,సహకార కార్యక్రమంలో,ముఖ్య అతిధి స్టేట్ కౌన్సిల్ మెంబర్,కె.జయలక్ష్మి మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వం,11 సంవత్సరాల పరిధిలో అనేక చారిత్రాక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగానే ఆర్టికల్ 370,రద్దు అలాగే భవ్యమైన రామ మందిరం నిర్మించడం జరిగింది. త్రిబుల్ తలక్ ఎస్సీ,వర్గీకరణ ఉచిత రేషన్ ఆయుష్మాన్ భారత్,పాకిస్తాన్ యుద్ధం ఆపరేషన్ సింధూర్, విశ్వకర్మ యోజన,మేకింగ్ ఇండియా స్వదేశీ వస్తువులు వాడకం నుండి యూపీఐ సేవలు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నాం. దేశ భద్రత డిజిటల్ ఇండియా,ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు ప్రజలకు అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మధు సూదన్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు నర్సింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శులు బోయ వెంకటేశ్వర్లు,సంజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సమాజ్ అధ్యక్షుడిగా ఆంజనేయులు యాదవ్

**- బీసీల ఉద్యమానికి కొత్త ఊపిరి బొడ్డుపల్లి చంద్రశేఖర్**



**అక్షర వేదం/నల్గొండ నాగార్జునసాగర్,పెద్దవూర, జూన్ 16** న్యాయసమ్మతమైన బీసీ రాజ్యాధికార సాధన దిశగా నిరంతరం పోరాడుతున్న బీసీ సమాజ్ సంస్థ, సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నూతన నాయకత్వాన్ని రూపొందించడంలో మరో కీలకమైన అడుగు వేసింది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండల బీసీ సమాజ అధ్యక్షుడిగా పల్లెబోయిన ఆంజనేయులు యాదవ్ ని నియమించి, ఆయన్ను అధికారికంగా ప్రకటించిన వ్యక్తి బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి చంద్రశేఖర్. ఈ నియామకంతో పెద్దవూర మండలంలో బీసీ సమాజాన్ని క్రియాశీలంగా తీర్చిదిద్దే బాధ్యత ఆంజనేయులు యాదవ్ భుజాలపై పడింది. ఆయన గతంలో గ్రామ స్థాయిలో సేవా కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషించారు. నియామక పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ బొడ్డుపల్లి చంద్రశేఖర్, "మా లక్ష్యం ఒక్కటే – బీసీ సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థిరత్వం. ప్రతి మండలానికి ఒక నిబద్ధత గల నాయకుడు అవసరం. ఆ దిశగా ఈ నియామకం ఎంతో కీలకమైనది" అని తెలిపారు. పల్లెబోయిన ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ – "బీసీల సమస్యలపై పోరాడేందుకు, గ్రామ స్థాయి నుండి మండల స్థాయివరకు బీసీ యువతను, మేధాశక్తిని చైతన్యపరచేందుకు ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నాను" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి చంద్రశేఖర్ తో పాటు మండలంలోని పలువురు బీసీ నాయకులు, గ్రామ స్థాయి ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

## చెంగిచెర్లలో గంజాయి పట్టివేత

**అక్షర వేదం/మేడిపల్లి:** సోమవారం నాడు సమయం సాయంత్రం 6 గంటల సమయంలో, హనుమాన్ నగర్ చెంగిచర్ల లో మేడిపల్లి పోలీస్ మరియు మల్కాజ్గిరి SOT వారు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమనుస్పదంగా ఒక వ్యక్తి కనిపించగా వెంటనే పోలీస్లు అతడిని పట్టుకొని అతని దగ్గర ఉన్న కవర్ ను చెక్ చేయగా అతని దగ్గర 30 గ్రాముల గంజాయి దొరికినది. వెంటనే అతడిని విచారించగ అతడి పేరు ఎండి ఆదిల్, తండ్రి. ఉస్మాన్ వయసు 36 సంవత్సరాలు అని తెలిపాడు గంజాయి ని మహారాష్ట్ర నుండి మేకలు తీసుకవచ్చే వ్యక్తి దగ్గర నుండి తీసుకొన్నాడు అని తెలిపాడు. వెంటనే అతడిని అదుపులోనికి తీసుకోని 30 గ్రాముల గంజాయి ని స్వాధీనపర్చుకొని అతడిని రిమాండ్ కు తరలించామని సిఐ గోవింద్ రెడ్డి తెలిపారు.





## తెలంగాణ వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్‌కి వినతి

**- పాల్గొన్న వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు**

**అక్షర వేదం/హైదరాబాద్ జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వికలాంగుల సహాయ పరికరాలు మంజూరు చేయాలని నిర్ణయించారు, కాని07.06.2025 నుండి 18.06.2025 తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసిన వారికి మాత్రమే పరికరాలు మంజూరు చేస్తామని నిర్ణయం చేయడం సరైంది కాదు. కేవలం 11 రోజుల వ్యవదిలో దరఖాస్తుకు అవసరం అయిన సర్టిఫికెట్స్ తీసుకోవడం సాధ్యం కాదనే విషయాన్ని అధికారులు గుర్తించాలి. అధికారులు దరఖాస్తు చేసుకోవడానికి కనీసం 30 రోజుల సమయం అయిన ఇవ్వాలి. 11 రోజుల కాలపరిమితి పెట్టడం అంటే లబ్ధిదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది.ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలనే నిబంధన వలన గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉంది.దరఖాస్తులు ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో కూడా స్వీకరించేందుకు చర్యలు తీసుకోవాలి.తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ను సవరించాలని, దరఖాస్తు గడువు కనీసం జూన్ 30 వరకు పొడగించాలని, అఫ్ లైన్ ద్వార కూడ అప్లికేషన్ తీసుకోవాలని కోరడం జరిగింది. అందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించి గడువు తేదిని పెంచుతామని మ గుత్తికొండ, ఎన్ పి ఆర్ డి వెంకట్, రాజలక్ష్మి,యశోద తదితరులు ఉన్నారు.

## సింగరేణి అధికారుల పిఆర్పి చెల్లించండి: సిఎంఓఏఐ

**- పిఆర్పి చెల్లించాలని ఆర్జీ1 అధికారుల నిరసన**



**అక్షరవేదం, గోదావరిఖని: జూన్16:** ఆర్జీ1 ఏరియా అధికారుల సంఘం ఆద్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. పలు సమస్యలు పరిష్కరించాలని ఏరియా జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ కి మెమోరాండం అందజేశారు. అధికారుల వేతనాలలో భాగమైన 2022-23 పిఆర్పి చెల్లింపు, కోల్ ఇండియాలో 2023-24 పిఆర్పి చెల్లింపుకు సంభందించి ఉత్తర్వులు కూడా వెలువరించడం, ఉచిత విద్యుత్తు, ఐఐటి/ఐఐఎం ఫిజురీయింబర్స్మెంట్, 2007-14 పిఆర్పి, పారదర్శకమైన పదోన్నతి పాలసీ, బదిలీలు మరియు ఇతర సమస్యల పరిష్కారంలో యాజమాన్య జాప్యంపై నిరసన తెలిపారు. ఈ నెల 23లోపు సమస్యలు పరిష్కరించాలని, లేదంటే జూన్ 24నుండి నల్ల బ్యాడ్జీలు ధరించడం, రిలే నిరాహార దీక్షలు చేయడం, రూల్స్ ప్రకారం పని చేయడం వంటి నిరసన తప్పదని హెచ్చరించారు. ఆర్జీ1 అధికారుల సంఘం ప్రెసిడెంట్ బి. మల్లేశం, జనరల్ సెక్రెటరీ కోలా మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ డా" విష్ణు మూర్తి, అంజయ్య, దామోదర్, అన్వేష్, ఏరియా లోని అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైయ్యేస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్న ఈదునూరి శంకర్

**అక్షరవేదం, గోదావరిఖని: జూన్16:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపెల్లి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రక్తదాన దినోత్సవ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించినందుకు గోదావరిఖనికి చెందిన ఈదునూరి శంకర్ కు ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హయ్యెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు, ప్రశంస పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా 22 సంవత్సరాలుగా ఈదునూరి శంకర్ చేస్తున్న యువజన, చైతన్య ,సేవా, కార్యక్రమాలపై కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ సాదుల వెంకటేశం రాజగోపాల్ , శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు పాల్గోన్నారు



# అమెరికాలో తెలంగాణ వాసులకు అండగా నిలవాలి

**● అమెరికా న్యాయ నిపుణులకు, డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి సూచన**



**అక్షర వేదం/వనపర్తి జూన్ 16:** అమెరికా అధ్యక్షులు డోనాల్డ్. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అమెరికాలో ఇబ్బందులు ఎదురుకుంటున్న తెలంగాణ విద్యార్థులు ఎన్.ఆర్.ఐ.లకు న్యాయపరంగా అండగా ఉండాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్. జిల్లెల. చిన్నారెడ్డి అమెరికా న్యాయ నిపుణుల బృందానికి సూచించారు. సోమవారం ప్రజా భవన్,లో టీ.పీ.సీ.సీ.ప్రవాసి విభాగం కన్వీనర్ బొజ్జ అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా న్యాయ శాఖ,ఆటార్నిలు జోషువా డాలైంపుల్ యహ్వా తాబిట్,సోమిరెడ్డి సంతోష్ రెడ్డి, విజయ్ ఎల్లారెడ్డి,తో కూడిన న్యాయ నిపుణుల బృందం చిన్నారెడ్డితో భేటీ అయింది.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ అమెరికాలో నివాసం ఉంటున్న వారితో పాటు ఉన్నత విద్యాభ్యాసం,కోసం వెళ్లిన విద్యార్థులు కూడా తీవ్ర భయాందోళనలతో ఉన్నారని అన్నారు.వారికి ఇమ్మిగ్రేషన్,వీసాలు ఉద్యోగ అభద్రత,కార్పొరేట్ లీగల్ సపోర్ట్ అందించాలని చిన్నారెడ్డి,అమెరికా న్యాయ నిపుణులకు సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో న్యాయ సేవలు అందించే అమెరికా సంస్థ తెలంగాణలో తమ సేవలను ప్రారంభించడం రాష్ట్ర వాసులకు భరోసానిస్తుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ప్రవాస భారతీయుల వీసా సమస్యలపై,అమెరికాలో వ్యాపారం చేయదలచిన సంస్థలకు న్యాయ సహాయం,లిటిగేషన్ సేవలు విద్యార్థులకు,యూఎస్ శిక్షణ అవకాశాలు,ఇవన్నీ హైదరాబాద్ నుంచే నిర్వహించేందుకు సోమిరెడ్డి,లా గ్రూప్,సీ.ఈ.వో.సంతోష్ రెడ్డి ముందుకు రావడం హర్షణీయమని చిన్నారెడ్డి అన్నారు.తెలంగాణను గ్లోబల్ లీగల్,టెక్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని ఆయన అన్నారు. అమెరికాలోని సోమిరెడ్డి,లా గ్రూప్ వ్యవస్థాపకుడు సీ.ఈ.వో.సోమిరెడ్డి సంతోష్ రెడ్డి నేతృత్వంలో,ప్రతినిధి బృందం చిన్నారెడ్డిని కలిసింది.

## ఎస్పీ.కార్యాలయంలో ప్రజావాణికి 20 ఫిర్యాదులు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 16:** జోగులాంబ గద్వాల ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్,డే లో,పిర్యాదు దారులు తమకు పోలీస్ స్టేషన్,లో న్యాయం జరుగలేదని భావించి నప్పుడు తమ సమస్యను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవచ్చనీ జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు అన్నారు.ప్రజా వాణి సందర్భంగా జిల్లా,లోని వివిధ ప్రాంతాల నుండి 20,పిర్యాదులు రాగా వాటినీ డి,ఎస్పీ,సర్కిల్ అధికారుల సమక్షంలో,ఎస్పీ.అర్జిదారుల నుండి స్వీకరించి,పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి.పోలీస్ అధికారులతో ఫోన్,లో మాట్లాడి సంబంధిత పిర్యాదులపై,తక్షణమే స్పందించి చట్ట ప్రకారం చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించడం తో పాటు ఆయా పిర్యాదుల విచారణ,చేదన,కై పలు సూచనలు చెయ్యడం జరిగింది.వచ్చిన పిర్యాదులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై రిపోర్టు పంపాలని ఆదేశించారు గ్రీవెన్స్,డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్య మైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగ్లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్,లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ.తెలిపారు.వచ్చే పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి,12 పిర్యాదులు.ప్లాట్స్ కబ్జా,కు సంబంధించి,04 పిర్యాదులు గొడవకు సంబంధించి,01,గర్ల్ మిస్సింగ్ కు సంబంధించి01,ఇతర అంశాలకు సంబంధించి,02 పిర్యాదులు రావడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలకు వాహన సౌకర్యం కల్పించాలి



**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 16:** బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జేసీ కి రీప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో ఉన్నటు వంటి ప్రభుత్వ పాఠశాలాలకు భూపాలపల్లి టౌన్ పరిధిలోని బాల బాలికలకు వాహన సౌకర్యాలు కల్పిస్తే నీరు పేదలు అనగారిన కులాలైనటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ కులాలగిరి చెందిన పిల్లలు చదువుకునేటువంటి అవకాశం ఉంటుందని జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రైవేట్ స్కూల్లో విచ్చలవిడిగా తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు కూలినాటి చేసుకునే నిరుపేద కుటుంబాలకు వాళ్లకు పిల్లలు చదువుకునే కళ నెరవేరకపోగా పైసలు కట్టలేక అనేక రకాల ఇబ్బందులకు గురై ఆ పిల్లలు చదువుకు దూరమై అనేక రకాల వ్యసనాలకు, బానిసవుతున్నారు వీటి నుంచి దూరం కావాలంటే ఇప్పుడే స్టార్టింగ్ స్కూలు ప్రారంభ దశలో ఉంది గనుక పిల్లలందరికీ వాహన సౌకర్యం కల్పిస్తే ఖచ్చితంగా స్కూలుకు వస్తారు ప్రభుత్వ స్కూళ్లలో మంచి చదువుకొని గొప్పవాళ్ళు అవుతారు భూపాలపల్లి టౌన్ లో వివిధ కాలనీలకు ప్రభుత్వ స్కూలు తరపున వాహన సౌకర్యం గనుక కల్పిస్తే ఖచ్చితంగా బడికి రావడానికి సిద్ధంగా ఉన్నారు. కొంతమంది మా దృష్టి కూడా తీసుకురావడం జరిగింది. దీనికి కలెక్టర్ ఎమ్మెల్యే చిరువ తీసుకొని కచ్చితంగా వాహన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తునాం జిల్లా కమిటీ నాయకులు చిట్యాల శ్రీనివాస్ మందా రమేష్ పుల్ల అశోక్ జన్నే లక్ష్మణ్ పంగ మహేష్ చిర్ర శ్రీకాంత్ మరియు రవీందర్ పాల్గొన్నారు.

## పూర్తి కాలపు ఎస్టిఓను నియమించాలి

**● టిఆర్టిఎఫ్ మండల అధ్యక్షుడు అజ్మీర అనిల్**

**అక్షర వేదం/మహదేవ పూర్, జూన్ 16 :** మహా దేవపూర్ ఎస్టీఓ కార్యాలయంలో పూర్తి కాలపు ఎస్టీవోను నియమించాలని మహాముత్తారం మండల టిఆర్టిఎఫ్ అధ్యక్షుడు అజ్మీర అనిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్టిఓ కార్యాలయంలో పూర్తికాలపు ఎస్టిఓ అధికారి, లేకపోవడంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ఎస్టిఓ అధికారి ఆఫీసులో అందుబాటులో ఉండడం లేదని ఫోన్ చేసినా స్పందించడం లేదని ఆరోపించారు. దాటవేత ధోరణి ప్రదర్శిస్తూ ఉండడం వల్ల చాలా బిల్స్ పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. దీంతో ఆర్థికంగా ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అనిల్ తెలిపారు. తక్షణమే పూర్తి కాలపు ఎస్టీఓ ను నియమించాలని ఉన్నతాధికారులను కోరారు.

# నిందితులను తప్పిస్తూ అట్రాసిటీ కేసులను నీరుగారుస్తున్న పోలీసులు

**● ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు బత్తుల రాంప్రసాద్ ధ్వజం**



**హైదరాబాద్, జూన్ 16 (అక్షర వేదం) :** ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసుల్లో సకాలంలో చర్యలు చేపట్టకుండా అసలైన నిందితులను తప్పిస్తూ కొందరు పోలీసులే కేసులను నీరుగారుస్తున్నారని, తద్వారా బాధితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు బత్తుల రాంప్రసాద్ ఆరోపించారు. హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాంబాగ్ లో గత యేడాది ఇంటి డాక్యుమెంట్లు తాకట్టుపెట్టి తీసుకున్న రుణం తాలూకు వడ్డీ డబ్బులు సకాలంలో చెల్లించలేదన్న కక్షతో కొందరు వ్యక్తులు, ఓ ఫైనాన్సర్ సోదరుడు కలిసి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆటోడ్రైవర్ కె.నర్సింగ్ ఇంటిపై మూకుమ్మడిగా దాడిచేసి ఇంటి గేటును ధ్వంసం చేసి అతడిని, అడ్డువచ్చిన అతడి భార్యా ఆడ పిల్లలను కూడా కొట్టారని, కులం పేరుతో అసభ్యకరంగా దూషించారని ఆరోపించారు. ఈ సంఘటనలో హబీబ్ నగర్ పోలీసులు మొదట నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసి హక్టు కింద కేసు నమోదు చేసినప్పటికీ, కొన్ని రోజుల తర్వాత ఈ కేసులో అగ్రకులానికి చెందిన వ్యక్తి పేరు తొలగించి, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టంలోని షెడ్యూల్డ్ నేరాల కింద ఉన్న సెక్షన్లు 3(2)(విఎ) లను నమోదు చేయకుండా ఉన్న సెక్షన్లను కూడా తొలగించారని, బాధితుడి పేరును కూడా నర్సింగ్ కు బదులుగా నర్సింగ్ రావు అని తప్పుగా నమోదు చేసి కేసును నీరుగార్చారని ఆరోపించారు. పోలీసుల కుట్రతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ప్రభుత్వం తరపున బాధితుడి కుటుంబానికి అందాల్సిన నష్ట పరిహారం కూడా అందకపోగా, వారికి న్యాయం జరుగలేదని వాపోయాడు నిందితులపై తాను పెట్టిన ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసును ఎలా ఎత్తేస్తారంటూ బాధితుడు నర్సింగ్ హబీబ్ నగర్ రాణా, ఆసిఫ్నగర్ ఏసీపీ కార్యాలయాల చుట్టూ ఇంత కాలంగా తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదని, చివరికి ఇటీవలే ఈ కేసులో బాధితుడైన నర్సింగ్ హఠాన్మరణం చెందడంతో అతడి భార్యా, ముగ్గురు కూతుళ్లు అనాథలుగా మిగిలారని, వారి ఇంటి దస్తావేజులు కూడా ఇప్పటికీ దాడిచేసిన నిందితుల వద్దనే ఉన్నాయని, ఈ కుటుంబానికి పోలీసుల వల్లే అన్యాయం జరిగిందని రాంప్రసాద్ విమర్శించారు. కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందర్ నగర్ లో కూడా నిరుపేద మాదిగ సామాజిక వర్గానికి చెందిన కుటుంబంపై సుమారు నలభై నుంచి యాభై మంది భూకబ్జాదారులు మూకుమ్మడిగా దాడిచేసిన వీడియో ఆధారాలున్నా నిందితులను అరెస్టు చేయకుండా హైకోర్టు స్టే నెపంతో పోలీసులు బాధితుడి కుటుంబానికి అన్యాయం చేశారని రాంప్రసాద్ ఆరోపించారు. బోరబండ పోలీస్టేషన్ పరిధిలో కూడా బాధితులకు పునరావాసం కల్పించకుండా పోలీసులు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ఆయా కేసుల్లో బాధితులకు న్యాయం చేయాలంటూ ఇటీవల కలెక్టరేట్ లో జరిగిన మోనిటరింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఫిర్యాదు చేయగా ఆయన స్పందిస్తూ పోలీసు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించినట్లు బత్తుల రాంప్రసాద్ పేర్కొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లు పునర్విభజన

**● కార్పొరేషన్ పునర్విభజన పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**అక్షరవేదం, గోదావరిఖని: జూన్16:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో 60డివిజన్లుగా పునర్విభజన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం డివిజన్ల పునర్విభజన పై రామగుండం మున్సిపల్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం ఇన్చార్జి కమిషనర్ అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ లో లింగాపుర్, వెంకటరావు నగర్, ఎఫ్సిఐ ఎల్కలపల్లి గేట్, అక్బర్ నగర్ గ్రామాలు విలీనమైన నేపథ్యంలో 50డివిజన్ లు ఉన్న కార్పొరేషన్ ను 60 డివిజన్ లుగా పునర్విభజన చేయాలని సిడిఎంఏ సూచించిందని అన్నారు. 60 డివిజన్ లుగా రామగుండం కార్పొరేషన్ పునర్విభజన డ్రాఫ్ట్ ను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటి ప్లానర్ శ్రీహరి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్, రెవెన్యూ అధికారి ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**● రామగుండం జెడ్పి పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**అక్షరవేదం,గోదావరిఖని: జూన్16:** రామగుండంలోని జెడ్పీ పాఠశాల నిర్మాణ పనులు డిసెంబర్ లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్టిపిసి సి.ఎస్.ఆర్ నిధులతో చేపట్టిన పనులను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్టిపిసీ సీఎస్ఆర్ నిధుల కింద అదనపు తరగతి గదులు మంజూరు చేయడం జరిగిందని, 7అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు ప్రారంభించామని అన్నారు. డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేయాలని, తరగతి గదిలో నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పకడ్బందీగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పంచాయతీ రాజ్ డీఈ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వృద్ధ దంపతుల ఆదర్శ నిర్ణయం..!

**● వినూత్నంగా వృద్ధ దంపతుల పుట్టిన రోజు వేడుకలు ● దేహదానానికి ముందుకు వచ్చిన దంపతులను అభినందించిన ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు ● అభినందన పత్రాన్ని అందజేసిన సదాశయ ఫౌండేషన్**

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్16:** గోదావరిఖని శారదానగర్ కు చెందిన మాజీ ప్రభుత్వ ఉద్యోగి లైశెట్టి రాజయ్య-మధురమ్మ వృద్ధ దంపతులు ఆదివారం రాత్రి వినూత్నంగా వారి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. తమ మరణానంతరం దేహాలను మెడికల్ కాలేజీలకు దానం చేస్తామని ఈ సందర్భంగా అంగీకారాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ సంస్థ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ... నాకు మామగారు, నగరంలో అందరికీ ఎల్.రాజయ్యగా సుపరిచితులని, 88 సంవత్సరాల వయసున్న రాజయ్యతోపాటు వారి సతీమణి కూడా దేహదానం చేస్తామని తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని, వీరి నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా, కవిగా, పర్యావరణ ప్రియుడిగా అనేక ఆదర్శవంతమైన సేవనందించిన రాజయ్య, వైద్య విద్యార్థుల పరిశోధన కోసం తమ దేహాలను దానం చేస్తామని ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. పలువురు వక్తలు ఎల్.రాజయ్య సేవలను కొనియాడారు. అనంతరం దంపతులను సోమారపు సత్యనారాయణ శాలువాలతో సత్కరించారు. దంపతులతో కేక్ కట్ చేయించి మిఠాయి తినిపించారు. దంపతులకు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేహదాన అభినందన పత్రాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కె ఎస్ వాసు, జిల్లా మహిళా శాఖ అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరాములు, మగువ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శశికళతోపాటు రాములు, రాజమహేందర్, రాంరెడ్డి, అడ్వకేట్ మధు, రిటైర్డ్ పోలీస్ దేవి లక్ష్మీనరసయ్య, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి వెంకన్న, శారద నగర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజిరెడ్డి, ప్రతినిధులు సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా అధ్యక్షులుగా మల్లావఝుల వంశీ, ప్రధాన కార్యదర్శిగా నారాయణదాసు అశోక్



**అక్షరవేదం, గోదావరిఖని: జూన్16:** టియూడబ్ల్యుజే-ఐజేయూ పెద్దపల్లి జిల్లా మహాసభ నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈనెల 14న వివిధ పదవులకు పలువురు సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. సీనియర్ల చొరవతో ప్రతీ పోస్టుకు విరమణ అనంతరం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిలినట్లు ఎన్నికల అధికారి ఎలగందుల రవీందర్ ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షులుగా మల్లావఝుల వంశీ (గోదావరిఖని), ప్రధాన కార్యదర్శిగా నారాయణదాసు అశోక్(పెద్దపల్లి) ఉపాధ్యక్షులుగా సాదుల సుగుణాకర్, కొమరోజు చంద్రమోహన్, ఆరెల్లి మల్లేష్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, బాలే శివప్రసాద్, సహాయ కార్యదర్శులుగా గడ్డం రవీందర్, ముత్యాల నర్సయ్య, జబ్బార్ ఖాన్ జ్యోతుల ప్రవీణ్, బైరం సతీష్ కుమార్, ఎండీ గౌస్ పాషా, కోశాధికారి తగరం రాజయ్య, ఈసి మెంబర్లుగా ఆకుల రమేష్, తిరుమల సురేష్, కొలిపాక మనోహర్ రెడ్డి, గాదే బాలయ్య, దేవర వేణి శ్రీధర్, మల్యాల రమేష్ గౌడ్, గసికంటి రవీందర్, తాళ్ల రమేష్, లక్కాకుల నాగరాజు, సిహెచ్. కిరణ్ కుమార్, పర్స శ్రీనివాస్, మంతెన రమేష్, బాషు మియా, మామిడి సత్యనారాయణ, కన్నం చంద్రమౌళి, ఎలువాక కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికన జిల్లా కమిటీ ప్రతినిధులను పలువురు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ జాతీయ నాయకులు కోలా లక్ష్మణ్ తో పాటు వివిధ జిల్లాల నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నర్సయ్య తదితరులు పాల్గొని భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

# మంథని ఫ్రెండ్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అక్షర వేదం/మంథని,జూన్ 16:** మంథని ఫ్రెండ్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ఎ .గంగాధర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నూతన కార్యవర్గాన్ని నియమించడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షులుగా సీపతి బాన య్య, ఉపాధ్యక్షులు మందల సత్యనారాయణ రెడ్డి,కార్యదర్శి సువర్ణ గణపతి, క్రీడల కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్,సంస్కృతిక కార్యదర్శి మల్కా గోపాల్ రావు, కోశాధికారి బిరుదు మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా రావికంటి సతీష్,మెండే రాజయ్య,నరేండ్ల శ్రీనివాస్,ఆకుల రాజ బాబు,శివ శంకర్ లను నియమించారు. ఈ ఎలక్షన్ నిర్వహణ కమిటీ మాపై ఉన్న నమ్మకంతో బాధ్య తలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ క్లబ్బు అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు..








# కాకతీయ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా , జూన్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని తాత నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ స్కూల్ ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా హాజరై ప్రారంబించారు.వారు మాట్లాడుతు విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి అని కోరారు. అనంతరం కాకతీయ పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పాఠశాల చైర్మన్ సీతారాం రెడ్డి, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ రాజేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ శర్మ, పాఠశాల డైరెక్టర్స్ నరేందర్, బాలరాజు, సంతోషి, శశి కాంత్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లి దండ్రులు పాల్గొన్నారు

# నల్ల బెల్లం పట్టిక అమితే కఠిన చర్యలు తప్పవు

**● నల్ల బెల్లం పట్టివేత ● ముగ్గురిపై కేసు నమోదు ● ఎస్సై మాలోత్ సురేష్**

**అక్షరవేదం/నర్సింహులపేట,జూన్16:** రెండు బస్తాల నల్ల బెల్లం,ఐదు బస్తాల పటికీ పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ తెలిపారు.సోమవారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని లాలి తండాలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత నల్ల బెల్లం, పటికీ స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా అక్రమంగా బెల్లం పట్టిక గుడుంబా అమ్ముతే పోలీసు వారికి సమాచారం ఇవ్వండి

# రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన జడ్పీ సీఈవో



**అక్షరవేదం/రామన్నపేట జూన్ 16:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రైతు నేస్తం వెల్లంకి రైతు వేదిక లో జరిగిన కార్యక్రమానికి జెడ్పీ సీఈవో ముఖ్యఅతిథిగా హాజరైనారు ఇందిరమ్మ ఇండ్లపై వెల్లంకి గ్రామంలోరివ్యూ మీటింగ్ నిర్వహిం చినారు అనంతరం నర్సరీలను రామన్నపేట ఎంపీడీవో యాకూ బ్ నాయక్‌తో కలిసి పరిశీలించినారురామన్నపేట మండల కేంద్రంలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమానికి రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్అగ్రికల్చర్ ఆఫీసర్ ఎజాజ్ అలీ ఖాన్ ఏపిఎమ్. రాంప్రసాద్ఏ ఈ ఓ లు మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు మహిళా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాల వ్యానులను ఆపిన గ్రామ ప్రజలు

**అక్షరవేదం/రామన్నపేట జూన్ 16:**రామన్నపేట మండలం ఎన్నారం గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేట్ పాఠశాలకు పంపుతున్నారు దీంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రాక తక్కువ సంఖ్య పిల్లలతో పాఠశాల ఎట్లా నడపాలని ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలతో చర్చించారు కొంతమంది గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను పెంచాలని ప్రైవేట్ పాఠశాల వ్యానును ఆపారు



# టైమ్స్ కళాశాల విద్యార్థుల రాష్ట్ర ర్యాంకులు కైవసం

**● విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం**




**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్సు సప్లమెంటరీ ఫలితాలలో భువనగిరి పట్టణంలోని టైమ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర ప్రథమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ బొటనీ వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో లిఖిత 468/470 రాష్ట్ర ప్రథమ స్థానం, గీతిక 468,/ 470 రాష్ట్ర ప్రథమ స్థానం, బైపీసీలో మొదటి సంవత్సరం ఇఫాద్ కౌసర్ 438/440 రాష్ట్ర ప్రథమ స్థానం,ఆఫ్రిన్ బైపిసి మొదటి సంవత్సరం 437/440 రాష్ట్ర ద్వితీయ స్థానం, తో మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న ఏకైక సంస్థ టైమ్స్ కళాశాలని అన్నారు. టైమ్స్ కళాశాలలో క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తల్లిదండ్రులు టైమ్స్ కళాశాలలో చేర్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ డైరెక్టర్ అవినాష్ రాయి అధ్యాపకుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ కంచ కట్టయ్య యాది సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా, జూన్ 16:** సైన్స్ మనిషి స్వర్గీయ కంచ కట్టయ్య యాది సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సోమవారం రోజు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో కంచ కట్టయ్య యాది సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్ల అయిలయ్య పాల్గొని కంచ అయిలయ్యతో కలసి,కంచ కట్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పటు చేసిన సభలో పాల్గొన్నారు. కంచ కట్టయ్య రాసిన నేను హిందువునా అనే పుస్తకం రాష్ట్రంతో పాటు దేశంలో ఒక చర్చగా మారిందని, కంచ కట్టయ్య ,కంచ అయిలయ్య ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతరని అన్నారు. మూఢ నమ్మకాలు వద్దు సైన్స్ ముద్దు అనే దిశగా ప్రయాణించి అందరికి ఆదర్శంగా ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆయన పేరు మీద పాటశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు సైన్స్ పైన, ఇంగ్లీషు పైన మంచి అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ళటం చాలా గొప్పగా ఉందన్నారు. ఈ సందర్భంలో కంచ కట్టయ్య మరణించడం చాలా బాధాకరమన్నారు.కంచ కట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# పది లోపు అడ్మిషన్స్ ఉన్న పాఠశాలలను తక్షణమే మూసివేయాలి

**● ప్రభుత్వ పాఠశాల పేరెంట్ రామన్నపేట నోముల శంకర్**

**● వెంకి పెండ్లి సుబ్బి సావుకు వచ్చినట్లు ఉంది**



**అక్షరవేదం/రామన్నపేట:** ఎంపీ యుపిఎస్ ఇస్కిల్లా బస్సు 10 ఊర్ల ఎంపీపీ ఎస్ లను 4 ఊర్ల జెడ్ పి హెచ్ ఎస్ లను మూతపెడుతుంది. ఇది ఎంత వరకు న్యాయం. ఒక ఊరిలో స్కూల్ నిలబడాలి అంటే 14 స్కూల్స్ మూతబడాలా? వాస్తవానికి మండలంలో లక్ష్మాపు రం శోభనాద్రిపురం నిదానపల్లి బాచుప్పల తుర్కపల్లి కుంకుడు పాముల రామన్నపేట ఇంకొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువ విద్యార్థుల సంఖ్య పదిలోపు ఉండడం దేనికి సంకేతం ఇస్తుంది ఉపాధ్యాయులు చానా ఉన్నత చదువు చదివినారుకానీ తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్లో మోజుతో గురుకుల పాఠశాలల మోజుతో కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలలను మార్చినారు ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యొక్క విద్యా విధానాలు మెరుగుపరుస్తుంటేవిద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు రెండు జతల బట్టలు పుస్తకాలు వారికి కావలసిన వైద్యం అందిస్తూ ఉంటే తల్లిదండ్రులుప్రైవేట్ స్కూల్లో మోజుతో విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు కొంతమంది ఉపాధ్యాయులు బెల్లు బెల్లు బిల్లు బిల్లు ఇల్లు ఇల్లు అన్నట్లుగా మండలంలో ఉండడం ద్వారా రోజురోజుకు ఆ పాఠశాల ల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం జరుగుతుందిప్రభుత్వం పది లోపు అడ్మిషన్లు ఉన్న విద్యార్థుల పాఠశాలలను గుర్తించి ఆ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించి దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయాలని గతంలో ప్రభుత్వ పాఠశాల అంటే ఎంతో నమ్మకంతో పాటు విశ్వాసం ఉండేది నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్న తల్లిదండ్రులకు మాత్రం ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల పథకాలు కావాలి కానీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాల వద్దు అన్న ట్లుగా ఉంది నేటికైనా తల్లిదండ్రులు వారి యొక్క మనసులను మార్చుకొని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బతికించాలని ప్రతినిత్యం పాఠశాలను సందర్శించివిద్యార్థుల యొక్క సృజనాత్మకతను ఉపాధ్యాయులు తీసుకొచ్చే విధంగా వారికి సహకరించి సరియైన సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపినారు